**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 19 డిసెంబర్ 2024 పేజీలు : 5 వెల : 5.00



## ఆర్టీసీలో కొత్తగా 3,039 జాబ్స్ భర్తీ పొన్నం ప్రభాకర్




ఆర్టీసీలో కొత్తగా 3,039 ఉద్యోగాలను టీజీపీఎస్?సీ ద్వారా భర్తీ చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అసెంబ్లీలో సభ్యులు వివేక్, ఆదిశ్రీనివాస్, పాల్వాయి హరీశ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. జిల్లా కేంద్రాలకు లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. దీంతో బస్సులకు డిమాండ్ పెరిగిందన్నారు. కొత్త రూట్లను పెంచుతున్నామని చెప్పారు. రాష్ట్రం ఏర్పాటు సమయంలో ఆర్టీసీలో 55వేల మంది ఉద్యోగులు ఉంటే.. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి 40వేల మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. 15 ఏండ్లు దాటిన బస్సును స్క్రాప్?కు పంపిస్తున్నామని.. కొత్త బస్సులు కొంటున్నామని చెప్పారు. గతంలో 50 శాతం ఆక్యుపెన్సీ ఉండేదనీ, నేడు 100శాతం దాటుతోందని చెప్పారు.వేములవాడ-ధర్మపురి-కొండగట్టు ఆలయాలను కలపుతూ బస్సుల లింకింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్లలకు బస్సులను పెంచుతామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ ఎరియర్స్ ఫండ్స్ రూ.280 కోట్లు చెల్లించామనీ, 21 శాతం పీఆర్సీ, కంపాసినేట్ అపాయింట్?మెంట్స్ చేస్తున్నామని తెలిపారు.

## వరంగల్ నగరంలో నకిలీ కేటుగాళ్లు..



వరంగల్ మహానగరంలో మాయగాళ్లు అడ్డదారిలో ఎక్కువగా డబ్బులు దండుకునేందుకు ఏకంగా భవన నిర్మాణ రంగంలో వాడే ఎలక్ట్రికల్ వైర్స్, స్విచ్ లను బ్రాండెడ్ కాంపెనీలు అయినటువంటి పొలుఖ్యాబ్, ఫెనోలెక్స్, గోల్డ్ మెడల్ కంపెనీల ముసుగులో నకిలీవి అమ్ముతున్నారనే పక్కాసమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, హన్మకొండ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టగా ఈ నకిలీ వ్యాపారం బయటపడింది.పొలుఖ్యాబ్, ఫెనోలెక్స్, గోల్డ్ మెడల్ కంపెనీలకు చెందిన ఎలక్ట్రికల్ వైర్స్, స్విచ్ లు లాంటి నకిలీలను అసలు వాటిగా నమ్మిస్తూ, అర్బుధ ఎలక్ట్రికల్స్ %డ% సానిటరీ యజమాని అయిన కంతిలాల్ పెగడపల్లి డబ్బాలు సమీపంలో గల తన షాప్ లో విక్రయిస్తున్నారనే సమాచారంతో మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా చేసిన ఆపరేషన్ లో రూ.16,34,900 విలువ గల వైర్స్ గుర్తించి సీజ్ చేశారు. దర్యాప్తులో భాగంగా ఎలక్ట్రికల్స్ యజమాని కంతి లాల్ విచారించగా పొలుఖ్యాబ్, ఫెనోలెక్స్, గోల్డ్ మెడల్ కంపెనీకి చెందిన వస్తువులకు మార్కెట్లో చాలా డిమాండ్ ఉన్నందున ఎక్కువగా డబ్బులు సంపాధించాలనే దురాశతో విక్రయిస్తున్నానని తెలిపినాడు. తదుపరి విచారణ నిమిత్తం నిందితున్ని, స్వాధీన పరుచుకున్న సామగ్రిని హన్మకొండ పోలీసులకు అప్పగించారు.

## లోన్ యాప్ వేధింపులు యువకుడి సూసైడ్




లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తట్టుకోలేక ఓ యువకుడు సూసైడ్ చేసుకున్నాడు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఈ ఘటన జరిగింది.గ్రామానికి చెందిన మద్ది గంగాధర్ (30) మండలంలో మిషన్ భగీరథలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. లోన్ యాప్?లో రూ.3 లక్షలు అప్పు తీసుకున్నాడు. తీర్చకపోవడంతో యాప్ నిర్వాహకులు వేధించడం ప్రారంభించారు.వేధింపులు తట్టుకోలేక మూడు రోజుల క్రితం గంగాధర్? పురుగులమందు తాగాడు. బాధితుడిని వెంటనే ఎల్లారెడ్డిపేటలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడం తో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ కు తరలించారు. అక్కడ ట్రీట్ మెంట్ పొందుతూ మంగళవారం మరణించాడు.


## గచ్చిబౌలి నిత్య పెళ్లి కొడుకు బాగోతం




పెళ్లంటే అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాలు చూసుకుని సంబంధం కుదుర్చుకోవాలని పెద్దలు చెబుతుంటారు. కానీ.. ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి.మ్యాట్రిమోనీ సైట్లు పెళ్లిళ్లు కుదిర్చి కమీషన్లు దండుకునే రోజులొచ్చేశాయి. అంతా సవ్యంగా ఉండి.. మ్యాట్రిమోనీల్లో కుదుర్చుకున్న సంబంధం సక్సెస్ అయితే కథ సుఖాంతం అవుతుంది. అలా కాకుండా.. మోసగాళ్ల బారిన పడితే లబోదిబోమనాల్సిందే.ఎందుకంటే కొందరు ఈజీ మనీ కోసం మ్యాట్రిమోనీ సైట్లను అడ్డాగా మార్చుకుంటున్నారు. అలాంటి కేటుగాడే ఈ వంశీకృష్ణ. హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో ఉండే వంశీకృష్ణ తనను తాను ధనవంతుడిగా మ్యాట్రిమోనీ సైట్స్?లో పరిచయం చేసుకుంటాడు. నెత్తి మీద సరిగ్గా జుట్టే లేకపోయినప్పటికీ విగ్గులు పెట్టుకుని, లుక్ మార్చుతూ ఫొటోలు అప్?లోడ్ చేస్తాడు. మ్యాట్రిమోనీలో వరుడి కోసం వెతుకుతున్న అమ్మాయిలకు, అమ్మాయి తల్లిదండ్రులకు అందగాడు, డబ్బునోడు అనే ఫీల్ క్రియేట్ చేస్తాడు.మ్యాట్రిమోనీ డాట్‌కామ్‌లో అందమైన ఫొటోలు పెట్టి 'కోట్ల ఆస్తి ఉన్న తనకు వధువు కావలెను' అని వంశీకృష్ణ ప్రొఫైల్ అప్ లోడ్ చేస్తాడు. నమ్మి అతని వలలో పడిన అమ్మాయిలను పెళ్లి చేసుకుని, లక్షల కట్నం దండుకుని కొన్నాళ్లకు ముఖం చాటేస్తాడు. మరో గెటప్ తో మళ్లీ ప్రొఫైల్ అప్ లోడ్ చేస్తాడు. ఆ వచ్చిన డబ్బులతో రాయల్ లైఫ్ లీడ్ చేస్తుంటాడు. సింపుల్ గా చెప్పాలంటే.వంశీకృష్ణ దందా ఇది. ఇలా విగ్‌లు పెట్టుకుని, వేషాలు మారుస్తూ మోసాలకు పాల్పడుతున్న వంశీకృష్ణ దాదాపు 50 మంది అమ్మాయిలను పెళ్లి చేసుకుని మోసం చేశాడు.ఒక లేడీ డాక్టర్‌ను కూడా ఇలానే పెళ్లి చేసుకుని మోసం చేయగా.. ఇతని మోసాన్ని గ్రహించిన ఆ డాక్టర్ తండ్రి ధైర్యం చేసి సైబర్ క్రైం పోలీసులుకు ఫిర్యాదు చేయడంతో ఇతగాడి బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇలాంటి నిత్య పెళ్లిళ్ల కేసుల్లోనే ఇప్పటికే పలుమార్లు అరెస్టయి జైలుకు వెళ్లివచ్చినా వంశీకృష్ణ బుద్ధి మాత్రం మారలేదు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## క్యాన్సర్ కు వ్యాక్సిన్ వచ్చేసింది రష్యాలో ఫ్రీగా వేస్తున్నారు




ప్రపంచ వ్యాప్తంగా భయపెడుతున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది ప్రతి సంవత్సరం చనిపోతున్నారు. 2023లోనే ఒక్క ఇండియాలోనే 15 లక్షల మంది క్యాన్సర్ తో చనిపోయారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2 కోట్ల మందికిపైగా క్యాన్సర్ బారిన పడుతుండగా.. కోటి మంది వరకు చనిపోయారు. రాబోయే సంవత్సరాల్లో అంటే 2030 నాటికి క్యాన్సర్ నే ప్రతి ఏటా చనిపోయే వారి సంఖ్య కోటి 50 లక్షలకు చేరొచ్చని అంచనా.ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాక్సిన్ పై పెద్ద ఎత్తున పరిశోధనలు జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే రష్యా మొట్టమొదటి సారిగా క్యాన్సర్ వ్యాక్సిన్ తయారు చేసింది. రష్యాలోని ప్రతి ఒక్కరికీ ఈ క్యాన్సర్ వ్యాక్సిన్ వేయటానికి రెడీ అయిపోయింది.వైద్య రంగంలో ఇదో అద్భుతంగానే చెప్పొచ్చు.క్యాన్సర్ వ్యాక్సిన్ ను రూపొందించినట్లు తెలిపింది రష్యా. సోమవారం ( డిసెంబర్ 18, 2024 ) రష్యా ఆరోగ్యశాఖ మంత్రి మిఖాయిల్ మురాష్కో ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. క్యాన్సర్ కు వ్యాక్సిన్ ను తయారు చేశామని రష్యాలోని క్యాన్సర్ రోగులకు వచ్చే ఏడాది నుంచి ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.క్యాన్సర్ వ్యాక్సిన్ పై ప్రస్తుత ప్రిలినికల్ అధ్యయనాలు జరుగుతున్నాయని ఈ ఏడాది చివరి నాటికి ఫస్ట్ రిజల్ట్ పొందే దిశగా క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలిపారు మురాష్కో. చాలా మంది శాస్త్రవేత్తల బృందాలు సంయుక్తంగా ఈ వ్యాక్సిన్ ను అభివృద్ధి చేశాయన్న మురాష్కో ఈ వ్యాక్సిన్ ఎలాంటి క్యాన్సర్లను నయం చేస్తుందన్న అంశంపై క్లారిటీ ఇవ్వలేదు.క్యాన్సర్ కు రష్యన్ సైంటిస్టులు వ్యాక్సిన్ తయారు చేస్తున్నారని.ఇందుకోసం రష్యాకి చెందిన ఇవన్నికోవ్ ఇన్స్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నామని.ఏఐని ఉపయోగించి 30 నిమిషాల నుండి గంట లోపే వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు తెలిపింది రష్యా.

# అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



**ఎసమతా సైనిక్ దళ్ డిమాండ్**

**జహీరాబాద్, డిసెంబర్ 18 (మన వార్తా):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సమతా సైనిక్ దళ్ (ఎస్ఎస్డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ డిమాండ్ చేశారు. ఎస్ఎస్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్ అధ్యక్షతన జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు, రవికుమార్ లు మాట్లడుతూ రాజ్యంగా బద్ధంగా హెూం మంత్రిగా ఎన్నికైన అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్లే అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ సంస్కరణలను, మార్గాలను ప్రపంచం అనుసరిస్తుంటే, కేంద్ర హెూంశాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా మత మౌఢ్యంతో బాబాసాహెబ్ అంబేద్కర్ ను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పార్లమెంటు సాక్షిగా అమిత్ షా క్షమాపణ చెప్పాలని, లేదంటే దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. స్వతంత్ర ఉద్యమ నాయకులపై, రాజ్యాంగ నిర్మాతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎన్నికల్లో పోటీ కి అనర్హులుగా ప్రకటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు శ్రీకాంత్, శేఖర్, అరుణ్ కుమార్, ప్రశాంత్, రాజు, బాలకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ అమితాషా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 18 మనవార్త జిల్లా ప్రతినిధి అంతోని** :భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత,తడిత, పిడిత,బడుగు,బల హీన వర్గాల ఆరాధ దైవం,డాక్టర్ బాబా సాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ ని పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వ పోలీస్ శాఖ మంత్రి వర్యులు అమితాషా నిండు సభలో ఉదయం పార్లమెంట్ సమావేశంలో అంబేద్కర్ ని హీనంగా విమర్శించారు.దీని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,గద్దర్ అభిమానుల సంఘం,జజ్జనక కళా మండలి,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి,వెంటనే బీజేపీ పార్టీ అమితాషా ప్రజల కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.ఎందు కంటే అంబేద్కర్, అంబేద్కర్,అంబేద్కర్ అంటారు.దేవ్వునీ పూజిస్తే ఎన్నోపనులు అవుతాయి అని హేళనగా అనేక విషయాలు మాట్లాడారు.అమితాషా అంబే ద్కర్ వ్రాసిన రాజ్యాంగం ద్వారా నే నాయకుడయాడు.అది మరచి ఇష్టం వచ్చినట్లు పిచ్చిగా మాట్లాడు తున్నాడు.పార్లమెంట్ సమావేశంలో నే ప్రజలకు క్షమాపణ చెప్పాలి.లేదా పెద్ద ఎత్తున ప్రజా,విద్యార్థి,యువజ న,దళిత కార్మిక,మహిళ సంఘాలను కలుపుకొని అమితాషాకు వ్యతిరేకం గా కార్యక్రమాలు చేపట్టుతామని అన్నారు.


# అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**–సమతా సైనిక్ దళ్ డిమాండ్..**

**జహీరాబాద్, డిసెంబర్ 18 (మన వార్తా):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సమతా సైనిక్ దళ్ (ఎస్ఎస్డి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ డిమాండ్ చేశారు. ఎస్ఎస్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్ అధ్యక్షతన జహీరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు, రవికుమార్ లు మాట్లడుతూ రాజ్యంగా బద్ధంగా హెూం మంత్రిగా ఎన్నికైన అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్లే అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ సంస్కరణలను, మార్గాలను ప్రపంచం అనుసరిస్తుంటే, కేంద్ర హెూంశాఖ మంత్రిగా ఉన్న అమిత్ షా మత మౌఢ్యంతో బాబాసాహెబ్ అంబేద్కర్ ను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పార్లమెంటు సాక్షిగా అమిత్ షా క్షమాపణ చెప్పాలని, లేదంటే దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. స్వతంత్ర ఉద్యమ నాయకులపై, రాజ్యాంగ నిర్మాతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎన్నికల్లో పోటీ కి అనర్హులుగా ప్రకటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు శ్రీకాంత్, శేఖర్, అరుణ్ కుమార్, ప్రశాంత్, రాజు, బాలకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.




# యువత వ్యాపారంలో రాణించాలి



**–గాడిపల్లి భాస్కర్..**

**గజ్వేల్ డిసెంబర్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి పక్కన చాయ్ బంక్ హెూటల్ వద్ద ఇటీవల నూతనంగా ప్రారంభించిన శ్రీ వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ ను బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ సందర్శించి వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ యజమాని బత్తిని నరేష్ కుటుంబ సభ్యులను అభినందించారు, అనంతరం గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించి స్వశక్తితో ముందుకు వెళ్లాలని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ వినియోగదారుల మన్నన పొందే విధంగా స్వచ్ఛమైన వస్తువులతో, రుచికరమైన టిఫిన్స్ సరసమైన ధరలకు అందజేసి, మంచి గుర్తింపు పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు వెంకటేశ్వర్లు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మహమ్మదాబాద్. డిసెంబర్ 18. మన వార్త ప్రతినిధి :**

మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల నెం.1లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓ గా ధనుష్, మండల విద్యాధికారిగా విగ్నేష్ చారి, ప్రధానోపాధ్యాయులుగా ఎస్ వి.సిద్ధార్థ, తమ తమ విధులను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం విఠల్ మాట్లాడుతూ లాంటి కార్యక్రమాల వల్ల పిల్లలలో స్టేజి ఫియర్ తొలగిపోతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు గౌరమ్మ, పరిమళ, మంగమ్మ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 18 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** వక్ఫ్ బోర్డు సి.ఈ. ఓ ఇటీవల వక్ఫ్ భూముల్లో రిజిస్ట్రేషన్ల నిలిపివేయాలని, వంద సర్వే నెంబర్లతో కూడిన నిషేధిత జాబితాను విడుదల చేసిన నేపథ్యంలో ప్రజలు,మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి నిషేధిత జాబితాలో నుండి తమ కాలనీలు,బస్తీలకు చెందిన సర్వే నంబర్లను తొలగించాలని ఎంతో కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని ఇండ్లు కట్టుకున్నామని, తమకు అన్యాయం జరగకుండా చూడాలని కోరగా.వక్ఫ్ బోర్డు ప్రకటించిన జాబితాలోని బస్తీల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పేదల పక్షాన నిలబడతాన్నని ఎమ్మెల్యే మాటిచ్చారు,మల్కాజిగిరి నియోజకవర్గంలో 382 ఎకరాల విస్తీర్ణంలో 100 సర్వే నెంబర్లను వక్ఫ్ బోర్డు కు చెందినదిగాప్రకటించగా,దీనిలో 70 కాలనీలు,బస్తీలు, దాదాపు 30 ఏళ్ల క్రితమే ఏర్పడ్డాయి,1,967 కుటుంబాలు,దాదాపు ఒక లక్ష జనాభా ఉన్నారని,ఇప్పుడు రిజిస్ట్రేషన్ల నిలిపివేస్తే పేద ప్రజల అవసరానికి ఆడపిల్లల పెళ్లిళ్ల సమయానికో,పైచదువుల కోసమో ఇండ్లను అమ్ముకోవాలన్నా, కొనుక్కోవాలన్నా, రిజిస్ట్రేషన్లు జరగకపోతే ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వక్ఫ్ బోర్డు ప్రకటించిన నిషేధిత జాబితాలో నుండి పేద ప్రజల ఇండ్లను తొలగించాలని, అదేవిధంగా గౌతమ్ నగర్ డివిజన్ ప్రజల దాహార్తి తీర్చేందుకు రిజర్వాయర్ ను నిర్మించాలని,మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని చెరువుల పరిరక్షణ మరియు సుధరీకరణ కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్,3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్



**డిసెంబర్18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 3వ వార్డు కు చెందిన నర్సిరాజు మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్,3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు నర్సి రాజు చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. వారి తల్లిదండ్రులకు కుమారుడు లేని లోటును తరచుగా తలుచుకొని బాధపడకుండా గుండెధైర్యం చేసుకొని ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాకని బిక్షపతి, పెద్దోల పోచయ్య, సోమ్ రాజు, ఇది గాని కృష్ణ, నర్సి అశోక్, నర్సి మల్లేశం, నర్సి యాదగిరి, గజ్వేల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



**గజ్వేల్ డిసెంబర్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుదవారం కౌన్సిలర్ బాలేష్ గురుస్వామి, సీనియర్ నాయకుడు మచ్చ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, అయ్యప్ప మాల ధారణ వల్ల సర్వపాపాలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రజల విశ్వాసం అని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు, తాజా మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ స్వామి,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

*అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో టీచర్లు అందుబాటులో లేరని నిరసన తెలియజేస్తున్న*

# విద్యార్థులకు మద్దతు తెలిపిన తుడుం దెబ్బ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించే టీచర్లు పదో తారీకు నుండి సమ్మెలో ఉండటం వల్ల విద్యార్థులకు ఎలాంటి క్లాసులు జరగడం లేదు అందువల్ల విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు,నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులకు తుడుం దెబ్బ నాయకులు మద్దతు తెలియజేశారు,వారు మాట్లాడుతూ టీచర్లు చేస్తున్నటువంటి సమ్మెకు ప్రభుత్వం స్పందించాలి,పాఠశాలలో పరీక్షలు టైం టీచర్లు అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థుల చదువులు ఆగమవుతున్నాయని,తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు టీచర్లు అందుబాటులో ఉండేలా చూడలని తుడుం దెబ్బా జిల్లా నాయకులు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు బండారు సూర్యనారాయణ,తంబళ్ల రవి,కారం నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి..



**–ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు వినతి...**

**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**

ఎస్సి వర్గీకరణ చేయాలని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొలుగూరి సదయ్య వకీల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రత్యేక పర్యటన చేస్తూన్న ఏకసభ్య కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్డాక్టర్ షమిమ్ అక్తర్ ని బుదవారం న్యాయవాదులు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర వ్యాప్తంగా అంటే రాష్ట్రము యూనిట్ గా వెంటనే అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి చెందే విధంగా వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి ఆ కులాలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మట్టిల తిరుపతి, మారేపల్లి ప్రభాకర్, మోరే కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్లపల్లి నాగరాజును అభినందించిన కవ్వంపల్లి..



**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**

ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పర్లపల్లి నాగరాజు ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువకుల సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కు సూచించారు.ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమైన తర్వాత మొట్ట మొదటిసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని కలిసి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. యువకుల సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు టేకుల శ్రావణ్,చెంచల మణిదీప్, ఆకునూరి అజిత్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి..



**– కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ మద్దుల...**

**వీణవంక డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని, పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్ మద్దుల కోరారు. బుధవారం ఆయన వీణవంక మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదికాలాలపాటు ప్రజా శ్రేయస్సుకు పనిచేయాలంటే గ్రామాల్లో యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదని చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో యువతీ యువకులకు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పోటీకి అవకాశం కల్పించాలని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో స్థానికంగా బలం కలిగిన కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వీణవంక మండల పరిధిలో కొమ్మిడి రాకేష్ రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర స్థాయిలో ఏఐసీసీ అగ్రనేత లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మార్గదర్శనంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఫుల్ ప్రయారిటీ ఇవ్వాలని అభ్యర్థించారు. గత పాలకుల మాదిరిగా పాతవారికే మళ్లీ ప్రియారిటీ ఇస్తే గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయాలన్నిటిని నిశితంగా గమనించి యువతకు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పోటీకి పెద్దపీట వేయాలని కోరారు. పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువత చక్కగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం కల్పించి పరిశీలించాలని అభ్యర్థించారు.

## సేవా సమితి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ



**లక్షెట్టిపేట డిసెంబర్ 18 ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** శ్రీ శివ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగినది, సేవా సమితి సభ్యులు నరేందుల భీమన్న గారి అమ్మానాన్నల 28,38 వా వర్ధంతి సందర్భంగా చొప్పరి మానస అశోక్ లక్షెట్టిపేట వారికి కుట్టు మిషన్ పంపించడం జరిగినది , కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పాటిబండ్ల శ్రీరామమూర్తి, నరేందుల భీమన్న, ప్రభాకర్, వినోద్ శర్మ, నార్ల సుమలత, పెట్టం తిరుపతి, నలమస్ ధనలక్ష్మి, ప్రసాద్, తాటికొండ రమాదేవి, పల్లెర్ల మనోహర్, మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరి నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం:డిసెంబర్ 18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మెట్పల్లి పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 12,60 లక్షల ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు బుధవారం కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొబ్బరికాయకొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొట్టే మధు, మానకొండూర్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షారుక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, నాయకులు మహమ్మద్ హిసాముద్దీన్, భూమ ప్రవీణ్,జనగాం రాజయ్య,కుమార్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**గజ్వేల్ డిసెంబర్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ పట్టణంలో బుధవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందజేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్న వైద్యం కి ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచే గొప్ప కార్యక్రమం హే ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికంగా ఆదుకున్న ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటుమాజీ కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ శ్రీలా సాగర్ ప్రవీణ్, జిన్నా కృష్ణ దంతూరి నర్సింలు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు అడ్వకేట్స్ డైరీ అందజేత లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ కు సన్మానం



**–బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం..**

**వేములవాడ డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం 2025 అడ్వకేట్స్ నూతన డైరీలను ఆవిష్కరించి, బుధవారం న్యాయవాదులకు అందజేశారు. అదేవిధంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ గా నియామకమైన న్యాయవాది బొజ్జ నరేష్ ను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజినీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్, ప్రతాప సంతోష్, గొంటి శంకర్ బొడ్డు ప్రశాంత్ కుమార్, బొడ్డు గంగరాజు, పంపరి శంకరయ్య న్యాయవాదులు పాల్గొన్నారు

## బీసీ కులవృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది



**–బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్.....**

**వేములవాడ డిసెంబర్ 18 (మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్ )** వేములవాడ బీసీ కులవృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులవృత్తులలో కమ్మరం, వడ్రంగి కుల వృత్తులకు ప్రభుత్వాల నుండి ప్రోత్సాహక లేక పోవడం వలన కులవృత్తులు అంతరించి పోతున్నాయని మనుమయ సంఘం విజ్ఞప్తి మేరకు విధానసభలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చక్కకగా మాట్లాడారని హర్షం వ్యక్తం చేశారు. బీసీ కులాలకు చెందిన కులవృత్తులు కనుమరుగవుతున్న తరుణంలో బీసీ కులవృత్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోరారు. బీసీ కుల వృత్తుల సంక్షేమం కొరకు అన్నీ బీసీ కుల సంఘాలకు ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అధిక నిధులు కేటాయించాలని, నూతన పద్ధతుల్లో వస్తువులను తయారు చేయుటకు ఆర్థిక కార్పొరేషన్ల ద్వార రుణాలను మంజూరు చేయాలని, నూతన పద్ధతుల్లో వస్తువులను తయారు చేయుటకు పరికరాలను(మిషనరీ)లను పంపిణీ చేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలోనే నా జీవితంకడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**డిసెంబర్ 18 మన వార్త ప్రతినిధి**

ముద్విన్ లో హెల్త్ క్యాంప్ ను పరిశీలించిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ కడ్తాల్ మండలంలోని ముదివెన్ గ్రామంలో బుధవారం ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో కడ్తాల్ మండలంలో కొనసాగుతున్న హెల్త్ క్యాంప్ మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ వైద్యానికి నోచుకోలేని బడుగు బలహీన వర్గాల కోసం వారికి వైద్యం అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయకులు పొట్టి శ్రీను వినోద్ శంకరయ్య జంగయ్య జగన్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి...



**–అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్..**

**లక్షెట్టిపేట , డిసెంబర్ 17(మన వార్త రిపోర్టర్ మధు చారి)**కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా నిండు సభలో భారత రత్న, రాజ్యాంగ రచయిత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించి నందుకు భారత ప్రజలకు భే షరతుగా క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్ చేశారు. బుధవారం లక్షెట్టిపేట పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరం వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ను విమర్శించినోళ్లంతా కాలాగర్భంలో కలిసి పోయారని, అంబేద్కర్ పేరు మాత్రం చరిత్రలో చిర స్థాయిగా నిలిచి పోతుందన్నారు. బీజేపీ నిరంతరం రాజ్యాంగంపై దాడిచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ హక్కులను హరిస్తుందన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. బీజేపీ ఇప్పటికైనా తమ అగ్రకుల బుద్ధి మార్చుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెపుతారన్నారు. రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చి రాజ్యాంగంపై దాడి చేసి మనువాదాన్ని పునః ప్రతిష్ట చేయాలని చూడడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా బీజేపీ, అమిత్ షా బుద్ధి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మేకల బానేష్, కల్లేపల్లి విక్రమ్, పులి సునీల్, అల్లంపల్లి రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల కాంగ్రెస్ నాయకులు



**డిసెంబర్18బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలం(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** దేశప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ ఆదాని ఆర్థిక అవకతవకలు,మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోదీ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి. రాజ్ భవన్ ముందు పాల్గొన్న ధర్నా కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యాడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత–రామకృష్ణ,కొలుగురి రాజేశ్వర్ రావు, మేరుగు శ్రీశైలం,జాఫర్ రిజ్వి,పసుల భద్రయ్య, బొచ్చు శ్రీధర్,మీడియా ఇంచార్జి ధార్న వేణు,సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం శివకుమార్ గార్లు పాల్గొన్నారు.

## పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి



**డిసెంబర్ 18 మనవార్త ప్రతినిధి**

తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి దంపతులు అన్నదానం అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ముదిరాజ్ విచ్చేసి మండల పార్టీ అధ్యక్షుడు కలిసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అయ్యప్ప స్వాములు విచ్చేసి పరిపూజలో పాల్గొన్నారు.పడకల గ్రామంలో అయ్యప్ప పడిపూజ జరగడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం.వెల్జాల్ మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్. మూర్తి. జగ్గారెడ్డి. జక్కు శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ నర్సమ్మ, రాఘవులు. సుధాకర్ రెడ్డి సాకలి సత్తయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిలకాన్తం తుమ్మ నరసింహ బోల యాదగిరి నరసింహ రెడ్డి వెంకటేష్ గౌస్ అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు మరియు వివిధ గ్రామాల స్వాములు గురు స్వామి ముకుంద భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా గ్రామపంచాయతీభూమి పూజ



**గంభీరావుపేట డిసెంబర్ 18 ,మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండలం లోని కొత్తపల్లి, లింగన్నపేట మల్లారెడ్డిపేట శ్రీగాద, గ్రామంలో నూతనంగా మంజూరైన అయినటువంటి అంగన్వాడి నూతన కేంద్రాల నిర్మాణానికి సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇ%శీ%న్చార్జి కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ బుధవారం చేశారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముచ్చర్ల తండా ప్రత్యేక గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మరియు లింగన్నపేట హెల్త్ సబ్ సెంటర్ కి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని,మల్లారెడ్డిపేటలో8.5 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం, రాజేశ్వరరావు నగర్ కాలనీలో 18.5 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మండలానికి ఒక కోటి 40 లక్షలు మంజూరు చేశారని ఇందుకుగాను సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రావణి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీఓ రాజేశ్వర్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మడ్లు,సూపర్వైజర్ రేణుక, మండల ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, ఏం సి డైరెక్టర్లు అజా%శీ%, కోటలింగం, రాజనర్సు, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గంగి స్వామి ఉపాధ్యక్షుడు దేశెట్టి రాజశేఖర్, కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, జంగం రాజు, అజ్మీర భాస్కర్, శ్రీనివాస్, పంతం సురేష్, తో పాటు పలువుర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్షమాపణ చెప్పాలి...



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 18 )** పార్లమెంట్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి విశ్వవిజ్ఞాని గా వెలుగొందిన బాబాసాహెబ్ అంబేద్కర్ ని నిండు సభలో అవమానించడం దుర్మార్గమని తక్షణమే క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి పౌరుడు అంబేద్కర్... అంబేద్కర్... నామ జపం ఇప్పుడు ఇది ఫ్యాషన్ అయిపోయిందని, అన్నిసార్లు అంబేద్కర్ నామ జపం చేసే బదులు దేవుడు పేరును స్మరిస్తే ఏడు జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారని నీచమైన మాటలుమాట్లాడరని అన్నారు. అంబేద్కర్ పై మాట్లాడిన మాటలు,చేసిన విమర్శలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ దేశంలో మెజారిటీ ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ని గౌరవిస్తుంటే బిజెపి ప్రభుత్వం, మంత్రులు ఇంత నీచంగా ప్రవర్తించడం సరైనది కాదని తెలిపారు. సబ్బండ వర్గాలకు రాజ్యాంగంలో అనేక హక్కులు కల్పించి, ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుతంగా సమానత్వంతో, సోదర భావంతో, జీవించే విధంగా రాజ్యాంగం అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను, అధికార బలంతో, మతోన్మాద రాజకీయాలు చేస్తూ అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా నువ్వు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు సబ్బండ వర్గాలైన ప్రజలను ఏకం చేసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు మారపెల్లి విజయ్ కుమార్, మారపెల్లి సుధాకర్, బి ఎస్ ఎస్ పరకాల డివిజన్ కన్వీనర్ బోల్లపెల్లి ప్రసాద్, పుల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.


# నిష్పక్షపాతంగా ఉండి మెరుగైన సేవలందించాలి



**– నూతన ఎస్సై కి శుభాకాంక్షలు...**
**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి...**

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 18)** నిష్పక్షపాతంగా ఉంటూ.. మండల ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్సై పరమేశ్వర్ ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కోరారు. బదిలీలలో భాగంగా శాయంపేట నూతన ఎస్సైగా పరమేశ్వర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈక్రమంలో శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న, డైరెక్టర్ శానం కుమారస్వామి, నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, చింతల రవిపాల్, లాడే రాజ్ కుమార్, మార్కండేయ, వరదరాజు, సతీష్, వీరన్న, విష్ణు, భాస్కర్, అశోక్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోదారుల వాక్కుల సంస్థ ములుగు డిస్టిక్ చైర్మన్ గా గుండారపు రాజు



**ములుగు డిసెంబర్ 18 మనవార్త**
ప్రపంచ వినియోదారుల వాక్కుల సంస్థ ములుగు డిస్టిక్ చైర్మన్ గా ఏటూరునాగారం చెందిన గుండారపు రాజు నియమితులయ్యరు. ఈయన నియామకాన్ని రాష్ట్ర చైర్మన్, ఫౌండర్ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించి మంగళవారం అమీర్ పేటలోని సంఘాం కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా విద్యనగర్ లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల వాక్కులు పరిరక్షస్తూ నాణ్యమైన వస్తువులు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని చెప్పారు. ప్రతి వస్తువులో కల్తీ సమస్య తీవ్రమావుతోంది అటువంటి సంస్థలను గుర్తించి వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి వస్తువులోనైనా నాణ్యత లోపిస్తే తన దృష్టికి తీసుకురావాలని కోరుకుంటున్నాం,అలాగే మన ములుగు ప్రాంతంలో మీకు ఎటువంటి సమాచారం అందిచాలని ప్రపంచ కన్స్యూమర్ రైట్స్ ములుగు డిస్ట్రిక్ట్ చెర్మెన్ గుండారపు రాజు తెలిపారు.

# వెంటనే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలి



**ఇల్లంతకుంట డిసెంబర్: 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఎస్సీ వర్గీకరణ చేయాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రత్యేక పర్యటన చేస్తున్న ఏక సభ్య కమిషన్ తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చినటువంటి రిటైర్డ్ జస్టిన్ డాక్టర్ షమీమ్ అక్తర్ నీ బుధవారం ఇల్లంతకుంట మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ తరఫున సీనియర్ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర వ్యాప్తంగా అంటే రాష్ట్రము యూనిట్ గా వెంటనే అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో 59 కులాలు ఉండగా జనాభా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి చెందే విధంగా వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేసి ఆ కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పసుల వెంకటి మండల అధ్యక్షులు మంద రాజు ఉపాధ్యక్షులు పట్టణ మహేందర్ మండల కార్యదర్శి సావనపల్లి శంకర్ బొడ్డు వెంకటేశం బెజ్జంకి శ్రీను గ్రామ శాఖ అధ్యక్షులు జేరిపోతుల రమేష్ మండల నాయకులు పాల్గొన్నారు.

# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



**-మూడున్నర లక్షల విలువ గల నూతన వస్త్రాలు, బ్యాగులు,ఆర్థిక సాయం అందజేత...**
**-క్రీస్తు చూపిన ప్రేమ అందరికీ పంచాలి మోజెస్ ములక..**
**(బూర్గంపాడు /మనవార్త,18, డిసెంబర్, 24)**
హైదరాబాదుకు చెందిన షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలోగల సీయోను ప్రేయర్ హౌస్ మందిరంలో బుధవారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు షిలోహు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా బూర్గంపాడు, భద్రాచలం, అశ్వాపురం, కరకగూడెం,పినపాక, ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు, అల్లూరిసీతారామరాజు జిల్లా, ఏటపాక, విఆర్.పురం, కూనవరం, రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలకు ఒరిస్సా రాష్ట్రంలోని మద్యపాక రాజుపేటలకు చెందిన 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ"మూడున్నర లక్షల విలువ కలిగిన నూతన వస్త్రాలు, బ్యాగులు,నగదుపంపిణీ చేశారు. నేడు జరిగిన ప్రార్ధన కూడికలో షిలోహుమిషనరీ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలని ఆయన అన్నారు. అదేవిధంగా జనగామకు చెందిన అగాపే ఇంటర్ ఫెయిత్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ కేఎం జాన్, జయమణి జాన్ లు ఈ ప్రాంత సేవకులకు వస్త్రాలను పంపిణీ చేశారు. హైదరాబాద్ కు చెందిన బ్రదర్ జోనా బ్యాగులను అందజేశారు. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక గీతాలను మరియు ప్రత్యేక ప్రార్థనలను చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్ధన సమావేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మినిస్ట్రీస్ బృందం పాస్టర్ సైమన్, పాస్టర్ రాజీవ్, మోతుకూరి చరణ్. బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక, బ్రదర్ ప్రవీణ్ బ్రదర్ ఇమ్మానుయేల్.ఆయా మండలాల కో–ఆర్డినేటర్లు డి. పెద్దారావు, యాకోబు, టిఎమ్. కుమార్, పాల్, జోన తాన్, తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర ప్రజల ఆశా కిరణం కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి




**డిసెంబర్ 18 మన వార్త ప్రతినిధి**
**-తాండ్ర గ్రామంలో సొంత నిధులతో అనేక కార్యక్రమాలు...**
**-ఎంపీ ఎమ్మెల్యే గెలుపులో కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు..**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన కాయితి ప్రభాకర్ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ యువ నాయకులు ఖాయితి ఆశాదీప్ రెడ్డి తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారు. పేద ప్రజల ఆశా కిరణం లా కనబడుతున్నారని ప్రజలు అంటున్నారు. ప్రజాసేవ చేయడంలో తనకు తానే సాటి అని చాటి చెప్పే నాయకుడిగా పేద ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ తన మంచి మనసు చాటుకుంటున్నాడు. తను చేస్తున్న సేవలకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాండ్ర గ్రామాని గుర్తు చేసే విధంగా అతని సేవలు ఉన్నాయి. కల్వకుర్తి, అచ్చంపేట,నియోజకవర్గాలలో పేద ప్రజలకు ఆర్థిక సహాయాలు, దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం,ఆపదలో ఉన్నాను అని అన్న పేద ప్రజలకు వారిని వెన్ను దన్నుగా నిలిచి వెన్నుతట్టి ఆదుకోవడం,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆఖరి తీరుస్తున్నాడు,ఇటువంటి సేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. తాండ్ర గ్రామంలో తన సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు,తాండ్ర గ్రామంలోనే కాకుండా జూపల్లి, గోకారం,చంద్రాయన్ పల్లి ఇలా చెప్పుకుంటూ పోవాలంటే చాలా గ్రామాలలో కాయితి ఆశాదీప్ రెడ్డి సేవలు అందుతున్నాయి. తన జీవితం ఎప్పుడూ ప్రజాసేవకే అంకితం చేస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తానని కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అంటున్నారు. పేద ప్రజల కు దేవుడుల సేవ చేస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డిని ఎలాంటి పదవి లేకుండా సేవ కార్యక్రమాలతో సంతృప్తి చెందిన ప్రజలు,ఒక ప్రజా ప్రతినిధిగా చూడడమే తమ ముందున్న కర్తవ్యం అని అంటున్నారు. ఆపదలో పిలిస్తే పలికే అన్నగా,ఒక ఇంటి పెద్దగా ప్రజల ఆశీర్వాదం పొందుతున్న ఆశాదీప్ రెడ్డి

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**శంకరపట్నం: డిసెంబర్18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాక అదనపు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాన రహదారి పక్కన మహాలక్ష్మి మహా మార్ట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,డైరెక్టర్ తనుకు ప్రభాకర్,గాజుల వెంకటేశ్వర్లు,మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోలంగూరి సదానందం, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షారుక్,అజయ్, ఇస్సామోద్దీన్,భూమ ప్రవీణ్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ మీర్జా అరీఫ్ బేగ్,నాయకులు జనగాం రాజయ్య,గొడిశాల ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18వడ్ల బస్తాలను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 18)** వరి పంట కోసుకొని వడ్లను 18 బస్తాలలో నింపుకొని పొలంలో వుంచగా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన ఘటన వసంతాపూర్ గ్రామంలో జరిగింది. శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం వసంతాపూర్ గ్రామానికి చెందిన ఓదెల సదాశివశంకర్ అనే రైతు ఈనెల 16న తన వరి పంట కోసుకొని వడ్లను 18 బస్తాలలో నింపుకొని పొలంలో వుంచినాడు. మరుసటి రోజు అయినా 17వ తారీఖు నాడు మధ్యాహ్న సమయంలో 18 బస్తాలను ఎద్దుల బండిలో తెచ్చుకుందామని పొలం వద్దకు వెళ్లి చూడగా బస్తాలు కనిపించడం లేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన వడ్ల బస్తాలను ఎత్తుకెళ్లారని వాటి విలువ 27000 రూపాయల వరకు ఉంటుందని పోలీస్ స్టేషన్ లో రైతు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇసుక క్వారీ నిర్వహణకు గ్రామ సభ ఆమోదం



**వాజేడు డిసెంబర్ 18 మనవార్త**
ములుగు జిల్లాలోని వాజేడు మండలంలో టేకులగూడెం గ్రామపంచాయతీలో పిసా గ్రామ సభ మండల పంచాయతీ శ్రీకాంత్ నాయుడు అధికారి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం గ్రామసభ భీమా శంకర గిరిజన ఇసుక క్వారీ ని సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీలో 474 ఓటర్లు ఉండగా పూర్తి స్థాయి కోరం ఉందని అధికారులు ప్రకటించారు. చేతులెత్తి భీమ శంకర క్వారిని అమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయ, ఎంపిఓ శ్రీకాంత్ నాయుడు,ఇంచార్జి పంచాయతీ సెక్రటరీ రవీందర్ హాజరయ్యారు. చెరుకూరు గ్రామపంచాయతీలో పిసా గ్రామ సభ నిర్వహించగా కోరం లేకపోవడంతో పిసా గ్రామ సభను వాయిదా వేశారు.

# విద్యార్థులు క్రీడల్లో దేశానికి పేరు తేవాలి కల్వకుర్తి సీఐ నాగార్జున



**డిసెంబర్ 18 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియం లో సీఎం కప్ క్రీడ పోటీలు జరుగుతున్నాయి అట్టి పోటీలలో ముఖ్య అతిథులుగా కల్వకుర్తి సీఐ నాగార్జున. ఎస్సై మాధవరెడ్డి పాల్గొన్నారు. సీఐ నాగార్జున షాట్ పుట్ ఆడిక్రీడలనుప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యతో పాటు క్రీడా పోటీలలో కూడా విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలు బయట పడతాయని క్రీడా పోటీల్లో ఉన్నత స్థాయికి రావాలని సీఐ నాగార్జున విద్యార్థులతో అన్నారు. క్రీడలు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలో రానిచ్చి దేశానికి మంచి పేరు తెచ్చే లా ప్రతి విద్యార్థి ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి. బిజెపి నాయకులు ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## ఏడు జన్మల ప్రాప్తి వద్దు-ఈ జన్మకు అంబేద్కర్ రాజ్యాంగమే దిక్కు



**జహీరాబాద్, డిసెంబర్ 18 (మన వార్తా):** ఏ దేవుడిని స్మరిస్తే ఏడు జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందవచ్చో కేంద్ర హెూం మంత్రి ప్రజలకు చెప్పాలని మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ అన్నారు. అంబేద్కర్ అంబేద్కర్ నామా జపం, ఇప్పుడు ఫ్యాషన్ గా మారిందని, ఆ జపం చేసే బదులు దేవుడి పేరును స్మరిస్తే ఏడు జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారని, అనే దిగజారుడు మాటలు కేంద్రమంత్రి హెూదాలో మాట్లాడడం తగదన్నారు. రాజ్యాంగం ద్వారా కుల మతాలకతీంగా, సబ్బండ వర్గాలకు ఆయా ఆధ్యాత్మిక స్వేచ్ఛను అందించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశ ప్రజానీకానికి అనేక హక్కులు కల్పించి, స్త్రీ, పురుషులకు సమానత్వంతో జీవించే హక్కును కల్పించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి ప్రజలకు క్షమాపన చెప్పాలన్నారు. న్యాయాన్ని రక్షించి, స్త్రీలకు పీడిత ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే రక్షణగా నిలువగలదని సంతోష్ కుమార్ అన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు సేకరణ..

**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పరభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి బాటని, జువాలాజీ సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బీ రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో ఓసి,బీసీ అభ్యర్థులు 55 శాతం, ఎస్సి ఎస్టి అభ్యర్థులు 50 శాతం సంబంధిత సబ్జెక్టులలో ఉత్తీర్ణులై ఉండాలి,పి హెచ్ డి, నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా,విద్యా అర్హతల కాపిలతో ఈ నెల 19న ఉదయం 10 గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూ కు హాజరు కావాలని తెలిపారు.గతంలో ప్రభుత్వ కళాశాలలో పనిచేసేవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## జస్టిస్ షమీమ్ అక్తర్ కు ఘన స్వాగతం



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 18(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు జిల్లా కు వచ్చిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కు బుధవారం జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.హనుమకొండ లోని హరిత కాకతీయ హెూటల్ కు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కు హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి మొక్కలను అందించి స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించి ప్రజలు, వివిధ వర్గాల నుండి వినతులు, అభిప్రాయాలను జస్టిస్ షమీమ్ అక్తర్ సేకరిస్తారని జిల్లా అధికారులు తెలిపారు.

## స్వర్ణజయంతి భవనం పైన అంతస్తు నిర్మాణానికి పూజ..



**జమ్మికుంట, డిసెంబర్ 18( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వర్ణజయంతి భవనం పైన అంతస్తు నిర్మాణానికి వేద పండితులు ఎలబాక వర ప్రసాద్ ఆశీర్వచనంతో 1985-1986 విద్యార్థుల సహకారంతో మరియు జమ్మికుంట పట్టణ ప్రముఖులు మరియు పూర విద్యార్థులు, దాతలతో బుదవారం పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య 100 బస్తాల సిమెంటు, శీల జయప్రకాష్ కరెంటు సామాగ్రి అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తేల రాజమౌళి, డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పూర్వ విద్యార్థులు పుల్లూరి శ్రీనివాస్, బొల్లం మనోహర్, పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్ మరియు కమిటీ సభ్యులు బుర్ర శివయ్య, కేతుపల్లి మాధవరెడ్డి, బాదం రమేష్, బచ్చు శివకుమార్, ముక్క జితేందర్ గుప్తా, చిదురాల భాస్కర్, చందా శివకుమార్, ఎక్కడి రగోతంరెడ్డి ప్రధాన చారులు గుడికందుల సుదర్శన్, పొలసాని సుధాకర్ రావు, ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

## నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేరళ కు సిరిసిల్ల జిల్లా వాసులు




**చందుర్తి మండలం. డిసెంబర్ 18.( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
మృత్య కార్మికుల కోసం ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమం కేరళ రాష్ట్రంలోని కూచి లో మూడు రోజుల పాటు జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ మృత్య కార్మికులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. చేపల పెంపకం మరియు చేపలు ఎగుమతి, దిగుమతి పలు 10 విషయాలు పై క్లుప్తంగా కార్మికులకు వివరించారు.ఈ సందర్భంగా చందుర్తి మండల ముదిరాజ్ అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ, కేరళ వెళ్ళడానికి సహకరించిన సిరిసిల్ల కో ఆర్డినేటర్ వంశీ, భూపతి రెడ్డి, మరియు జిల్లా మత్స్య పారిశ్రామిక చైర్మన్ చొప్పరి రాం చంద్రం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తుపాకుల ప్రశాంత్, గడ్డం మల్లేశం, దండు సాయి కుమార్,ఉప్పుల దేవయ్య పాల్గొన్నారు.

### తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కేంద్ర సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా

## పెద్ది ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా జూలూరు ప్రవీణ్ కుమార్



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 18(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యం.విద్యాలత ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని 11 గురు యంపిడిఓలు కలిసి ఏకగ్రీవంగా పెద్ది ఆంజనేయులు యంపిడిఓ పరకాల ను కూడా అధ్యక్షులుగా జూలూరు ప్రవీణ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా, యం. శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులుగా నందం విజయకుమార్ కోశాధికారిగా రామడుగు లక్ష్మీ ప్రసన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి గా గుండె బాబు మరియు కమటం అనిల్ కుమార్ లు కార్యవర్గ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఎన్నికల అధికారి యం. విద్యాలత 2024-25 నుండి 25-26 మూడు సంవత్సరాల వరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో యంపిడీఓల పాత్ర కీలకం అని అందరూ కష్టపడి పని చేసి జిల్లాను ఉన్నత స్థాయిలో నిపాలని కోరారు.నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సహృధ్భావ వాతావరణంలో సజావుగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అందరం కష్టపడి పని చేసి జిల్లా కలెక్టర్ గారికి మంచి పేరు రావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల్లో సహయ ఎన్నికల అధికారిగా హనుమకొండ జిల్లా ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.రవి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట యంపిడీఓ ఫనిచంద్ర, నడికుడ యంపిడిఓ శ్రీనివాస్, భీందేవరపల్లి యంపిడీఓ వీరేశం, జిల్లా పరిషత్ హన్మకొండ కార్యాలయ పర్యవేక్షకులు బి. రాంబాబు, జి.సునిల్,జి.రామ్మోహన్, వి.సురేష్ పాల్గొన్నారు

### క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు

## వన్నె తేవాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. రామచంద్ర కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డిపోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు షీల్డులు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ విద్యాసంస్థలు, పాలకులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులూ కొత్వాల శ్రీను, నాగా సీతారాములు, డిఎస్పో పరంధామిరెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ అధక్షులు యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక సర్వే



**-ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదు...**
**-6- 14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలలో ఉండాలి...**
**-జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 18(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** విద్యార్థులను బడికి పంపడం ప్రతి ఒక్కరి బాధ్యత 6-14 సంవత్సరాల విద్యార్థులందరూ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని, పాఠశాలలో నమోదయి బడికి రాకుండా ఉండే విద్యార్థులను కూడా గుర్తించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఈరోజు జిల్లా విద్యాశాఖ,కార్మిక శాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ , పోలీసు శాఖలతో జరిపిన ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ జిల్లాలో ఈ నెలలో చేపట్టనున్న బడి బయటి విద్యార్థుల సర్వే పై ప్రత్యేక సూచనలు చేశారు. ప్రతి పాఠశాలలో ఒక నెల కంటే ఎక్కువగా గైరహాజరు అయిన విద్యార్థులను గుర్తించి వారిని బడి బయట విద్యార్థులుగా ( ఓ ఎస్ సి ) విద్యార్థులుగా గుర్తించాలని ఆమె తెలిపారు. 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న విద్యార్థులు విద్యను ఆపివేస్తే వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా విద్యాభ్యాసం కొనసాగించడానికి ప్రేరేపించాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అలాగే విద్యార్థులందరినీ పాఠశాలలు ఆకర్షించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె తెలిపారు.



జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము బడిబాటి విద్యార్థుల గుర్తింపుకు సర్వే నిర్వహిస్తారని , అది డిసెంబర్ నెలలో మరియు జనవరి నెలలో నిర్వహించాల్సి ఉన్నందున సర్వే చేయవలసినటువంటి విద్యాశాఖకు సంబంధించిన ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సనల్ (సి ఆర్ పి స్ ) సంబంధిత ఆవాసములో ఉండే తల్లితండ్రులను, అంగన్వాడీ టీచర్లను, రిటైర్డ్ ఉద్యోగులను, యువజన సంఘాలను, భాగస్వాములు చేసుకోవాలని, గ్రామ సచివాలయ కార్యదర్శులు కూడా వీరికి సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్యసారదా దేవి తెలిపారు. సర్వే జరుగు విధానాలను, సర్వే జరుగుటకు అవసరమైన ప్రొఫార్మాలను, సూచనలను జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమావేశంలో ఇతర అధికారులకు తెలియజేశారు. ఇటుక బట్టి ప్రాంతాలను, పని ఆవాసాలను, వలస వచ్చే కార్మికులు ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సర్వే చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి , గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పోలీసు కమిషనరేట్ నుండి పి.వెంకన్న, మండల విద్యాశాఖ అధికారులు , తదితరులు ఈ సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లారీ నెంబర్ ప్లేట్ మార్చి ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**వేములవాడ డిసెంబర్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పరిధిలో లారీ నెంబర్ మార్చి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న, మధ్యప్రదేశ్ రాష్ట్రనికి చెందినటువంటి డ్రైవర్ రామ్ రతిష్ యాదవ్ భాను యాదవ్ అనునతడిని మరియు లారీ ని అదుపులోకి తీసుకొని లారీ డ్రైవర్ మరియు యజమాని నీలోజిపల్లి బోయినిపల్లి కి చెందిన అనుముల భాస్కర్ అనువారిపై కేసు నమోదు చేసినట్లు వేములవాడ పట్టణ పోలీసులు ప్రకటన విడుదల చేశారు..

## చలికాలం సందర్భంగా పేదలకు చద్దర్ల పంపిణీ



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్..**
**వేములవాడ డిసెంబర్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చలికాలం కావడంతో చలి తీవ్రత వల్ల యాచకులు పేదలు ఇబ్బంది పడుతుండడంతో ట్రస్ట్ సభ్యులు గుప్తదాత అందించిన సహకారంతో 50 రగ్గులు కొనుగోలు చేసి పేదలకు, యాచకులకు బుధవారం రోజున రాత్రి వేళల్లో జాతీయ భూమి సంపాదకులు జమ్మికుంట వాస్తవ్యులు పంతటి రవీందర్ చేతుల మీదుగా పేదలకు చద్దర్ల పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.